- నేను ఉగ్రవాదిని కాను.. కేజ్రీవాల్ సందేశం
- మూడో సంపన్న అభ్యర్థిగా హేమామాలిని
- బృందావనంలో 70 అంతస్తుల ఆలయం
- అద్దంలో చూసుకోండి.. మోదీకి దీదీ కౌంటర్
- పేపర్ బ్యాలెట్లో ఏం జరిగిందో తెలుసు: సుప్రీం

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

శ్రీరామ నవమి శుభాకాంక్షలు

NAMASTE TELANGANA




**హైకోర్టులో ఇద్దరు జడ్జిలకు పదోన్నతి**

పూర్తిస్థాయి న్యాయమూర్తులుగా జస్టిస్ జె శ్రీనివాసరావు, జస్టిస్ ఎన్ రాజేశ్వర్‌రావు

కేంద్రానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు › 11


బుధవారం WEDNESDAY 17.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 16+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 293 ‖ వెల (Price) రూ.6.50

సూర్యోదయం: 5-59, సూర్యాస్తమయం: 6-33. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: నవమి పగలు 3-15 వరకు. నక్షత్రం: ఆశ్లేష పూర్తి. వర్జ్యం: ఉదయం 7-29 నుంచి ఉదయం 9-17 వరకు. రాహుకాలం: పగలు 12-15 నుంచి పగలు 1-49 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-50 నుంచి పగలు 12-40 వరకు. అమృతకాలం: లేదు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




# ఈ సర్కారు ఏడాదైనా ఉంటదా!

- గుడ్డి లక్ష్మి వచ్చినట్టు లిల్లీపుట్‌గాళ్లు అధికారంలోకి వచ్చారు
- కాంగ్రెస్‌ను 60 ఏండ్లు చూసినం.. నమ్మితే మోసపోతం
- తెలంగాణకు బీఆర్ఎస్ అవసరం ఇప్పుడే ఎక్కువున్నది
- మన ఆశలు తీరాలంటే బీఆర్ఎస్ ఢిల్లీలో ఉండాల్సిందే
- ఆగమాగమైతే అడివడివైతం.. మనసుపెట్టి ఓటేయండి
- ఉద్యోగ ఉపాధ్యాయులు నిలకడగా ఆలోచించి చెక్ పెట్టాలె
- సీఎం రేవంత్ ఇక్కడొక మాట.. ఢిల్లీలో బీజేపీ పాట
- బీజేపీ తెలంగాణకేం చేసింది? అక్కరకు రాని చుట్టమది
- ఓటు ఆ పార్టీకేసినా.. మంజీరా నదిలో వేసినా ఒక్కటే
- అంబేద్కర్‌కు దండెయ్యరా? అహంకారమా? కావరమా?
- మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం తెస్తా.. ప్రజలను కాపాడుతా
- రైతుల్ని రక్షిస్తా.. దళిత బిడ్డలకు దళితబంధు ఇచ్చి తీరుతా
- మెదక్, జహీరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్
- దద్దరిల్లిన సభాస్థలి.. లక్షకుపైగా జనం హాజరు



### ఐదేండ్లుండనీ..

కాంగ్రెస్ గెలిచిందని మాకేమీ ఓర్వలేని తనం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఐదేండ్లు అధికారంలో ఉండాలె. పనిచేయాలె. ఐదేండ్లుంటేనే నల్లదేందో, తెల్లదేందో తెలుస్తది.

### కానీ..

కాంగ్రెస్ సభల్లో ముఖ్యమంత్రి మాట్లాడే మాటలు చూస్తుంటే, వణికిపోతున్నడని తెలిసిపోతున్నది. కాంగ్రెస్‌కు రెండు సీట్లు కూడా రావని సర్వేలు చెప్తున్నాయి. అన్ని జిల్లాల్లో రైతాంగం తిరగబడుతున్నది.

### ముఖ్యమంత్రే బీజేపీలోకి జంప్ కొడ్తడేమో..

ముఖ్యమంత్రి భయం, కంపం చూస్తుంటే... ఈ ప్రభుత్వం ఏడాది కూడా ఉండేటట్టు లేదనిపిస్తున్నది. ఎవరు ఎప్పుడు పోయి బీజేపీలో కలుస్తరో తెల్వదు. స్వయంగా ముఖ్యమంత్రే బీజేపీలోకి జంప్ కొడతడేమో తెల్వదు! సీఎం ఈడ ఒక మాట, ఢిల్లీలో ఒక మాట మాట్లాడుతున్నడు. ఆయన ఢిల్లీకి పోయి బీజేపీకి ఓటు వేయాలని టీవీలో చెప్తున్నడు. ఎవరు ఎవరికి బీ-టీమో ప్రజలు ఆలోచించాలె.

### అందుకే వాళ్లు లిల్లీపుట్‌గాళ్లు

మా ప్రభుత్వం పెట్టిన 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం దగ్గరికి పోవడం ఇష్టం లేనప్పుడు ఆ సచివాలయంలో ఎందుకు కూర్చుంటున్నరు? అది కూడా అంబేద్కర్ పేరుమీదనే ఉన్నది కదా. యాదగిరిగుట్ట కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే కట్టింది. మరి అక్కడికి పోయి ఎందుకు మొక్కుతున్నరు. ఎమ్మెల్యేలు ఉన్న క్వార్టర్లు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే కట్టింది. గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందులో ఎందుకు ఉంటున్నరు? అన్నీ తీసేస్తరా? మిషన్ కాకతీయ చెరువులు బంద్ చేస్తరా? ఏమేం బంద్ చేస్తరు? ఇందుకే వాళ్లను లిల్లీపుట్ గాళ్లు అని అంటున్న.

### టీచర్లు, ఉద్యోగులు ఆలోచించాలె

నాలుగు నెలలుగా ఏమవుతున్నదో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించాలె. బీఆర్ఎస్ ప్రభుత్వం మీకు ఎంత గౌరవమిచ్చిందో గుర్తు చేసుకోవాలె. ఎంత జీతం ఇచ్చినం. ఎంత పెద్ద పీఆర్సీలు ఇచ్చినం. తెలంగాణ స్పెషల్ ఇంక్రిమెంట్ ఎట్లా ఇచ్చినం. ఇవన్నీ మర్చిపోయి ఆగమాగం, అడివడివి అయితమంటే మీరే నష్టపోతరు తప్ప బీఆర్ఎస్ పార్టీ కాదు. మీకు తెలివితేటలు, బుద్ధి, గౌరవం ఉన్నది కాబట్టి ఆలోచన చేసి చెక్ బ్యాలెన్స్ చేయాలని ఉపాధ్యాయులను కోరుతున్న. ఎన్నికలు వస్తే ఆగమాగం కావొద్దు. మేధావులుగా ఆలోచించాలె. గవర్నమెంట్‌కు ముక్కుతాడు వేయాలని అప్పీల్ చేస్తున్న. **- కేసీఆర్** › 2


- పంట బోనస్ ఇవ్వాల్సిందే.. దానికి కోడ్ అడ్డు లేదు
- బోనస్ కోసం ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీద్దాం
- ఎన్నికల్లో బాండ్లు ఇచ్చారుగా.. ఇప్పుడు చిట్టీలివ్వండి
- డిసెంబరు 9 ఏమైంది? మళ్లీ ఆగస్టు 15 అంటరా?
- అసలు కాంగ్రెస్ రుణమాఫీ చేస్తదా? నమ్మగలమా?
- సాగు హామీలపై పోస్టుకార్డు ఉద్యమం చెయ్యాలె
- పోలీసులూ..దౌర్జన్యాలు బంద్ చేయండి..
- సల్వాజీ ది అక్రమ అరెస్ట్
- డీజీపీ తీరు మారాలి.. లేదంటే జనం తిరగబడతరు

కేసీఆర్ హెచ్చరిక

**భువనగిరి గురుకుల విద్యార్థి మృతి**

ఫుడ్‌పాయిజన్‌తో అస్వస్థత

5 రోజులుగా మృత్యువుతో పోరాటం › 12





# 40 మంది నక్సల్స్ మృతి!

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. మృతుల్లో అగ్రనేత శంకర్‌రావు

## ఎన్నికల వేళ ఎదురుకాల్పులు.. ఐదేండ్లలో అతిపెద్ద ఆపరేషన్

- కాల్పుల మోతతో దద్దరిల్లిన దండకారణ్యం
- మావోయిస్టు ప్లీనరీపై ఆర్మీ-పోలీసుల దాడి
- 29మంది మృతిచెందినట్టు అధికారిక ప్రకటన
- 40మంది చనిపోయారు: అనధికార వర్గాలు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- కాంకేర్‌లో భారీగా ఆయుధాలు స్వాధీనం
- కాల్పుల్లో ముగ్గురు జవాన్లకూ గాయాలు
- ఛత్తీస్‌గఢ్ చరిత్రలో అతిపెద్ద ఎన్‌కౌంటర్ ఇదే
- బస్తర్‌లో 4 నెలల్లో 79 మంది నక్సల్స్ మృతి
- ఎన్‌కౌంటర్‌తో ఏజెన్సీ ప్రాంతాల్లో రెడ్‌అలర్ట్



భూపాలపల్లి జిల్లా చల్లగరిగకు చెందిన శంకర్‌రావు



ఛత్తీస్‌గఢ్‌కు చెందిన లలిత



ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. పచ్చని అడవులు రక్తంతో ఎరుపెక్కాయి. బస్తర్ రీజియన్‌లోని కాంకేర్ జిల్లాలో మంగళవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 40 మంది మావోయిస్టులు హతమయ్యారని అనధికారిక వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు 29 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని అధికారులు ధ్రువీకరించారు. ఈ సంఖ్య మరింత పెరుగొచ్చని చెప్పారు. రాష్ట్రంలో జరిగిన అతిపెద్ద ఎన్‌కౌంటర్ ఇదేనని పోలీసులు చెబుతున్నారు. మరో రెండు రోజుల్లో లోక్‌సభ ఎన్నికల తొలి దశ ప్రారంభం కానున్న వేళ.. తాజా ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు నాలుగు నెలల వ్యవధిలో బస్తర్ రీజియన్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 79 మంది మావోయిస్టులు మరణించారు. › 7




ఆదిత్య శ్రీవాత్సవ





అనన్య రెడ్డి




కౌశిక్




అనిమేశ్ ప్రధాన్




హనిత

# సివిల్స్‌లో మెరిసిన పాలమూరు బిడ్డ

## అనన్యరెడ్డికి ఆలిండియా మూడో ర్యాంకు

- తొలి ప్రయత్నంలోనే విజయం
- కోచింగ్ తీసుకోకుండానే సత్తా
- మనోళ్లు 50 మందికి ర్యాంకులు
- యూపీకి చెందిన ఆదిత్య టాపర్
- 1,016 మంది అభ్యర్థుల ఎంపిక
- హనిత పట్టుదల ఆదర్శప్రాయం

సివిల్స్ తుది ఫలితాల్లో 50మంది తెలుగు అభ్యర్థులు జాతీయ స్థాయిలో సత్తాచాటారు. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకులకు చెందిన 22 ఏండ్ల దోనూరి అనన్యరెడ్డి మొదటి ప్రయత్నంలోనే ఆలిండియా మూడో ర్యాంకు సాధించారు. › 8